ప్రాంతీయతపై అభిమానం వెలకట్టలేనిది

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ వెంకట్‌తో కలిసి నూకపల్లిలో ప్రశాంత నిలయం ప్రారంభం

ప్రశాంత నిలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ వెంకట్, వెలమ సంక్షేమ మండలి సభ్యులు, తదితరులు

మల్యాల, నవంబర్ 13: తాము పుట్టి పెరిగిన ప్రాంతంపై గండ్ర మోహన్‌రావుకు ఉన్న అభిమానం ప్రత్యేకమైనదని, ఈ క్రమంలోనే తనవంతుగా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్మించిన ఆనందని లయానికి రూ. 50 లక్షలు అందజేసి ఉదారతను చాటుకున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని నూకపల్లిలో జగిత్యాల వెలమ సంక్షేమ మండలి నేతృత్వంలో దాతల సహకారంతో గండ్ర రాధమ్మ-రాఘవేందర్‌రావు పేరిట నిర్మించిన ప్రశాంత నిలయాన్ని (వృద్ధాశ్రమం) బుధవారం ఆయన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, వెలమ సంక్షేమ మండలి సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ఈ ప్రాంతంపై ఉన్న మమకారంతో మోహన్‌రావు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, వెలమ సంక్షేమ మండలి సభ్యులు దాతల సహకారంతో ప్రశాంత నిలయం నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర మోహన్‌రావు, బండారి సుధాకర్‌రావు, చెన్నమనేని వికాస్‌రావు, చల్మెడ లక్ష్మీనరసింహారావు, బండారు నరేందర్‌రావు, ఎన్నమనేని రాజేశ్వర్‌రావు, యాచమనేని వెంకటేశ్వర్‌రావు, వేణుగోపాల్‌రావు, అన్నమనేని సంజీవరావు, చిట్నేని సాగర్‌రావు, అన్నమనేని సత్యనారాయణరావు, దామోదర్‌రావు, శ్రవన్‌రావు, కోటేశ్వర్‌రావు, సురేందర్‌రావు, కిరణ్‌రావు, సురేందర్‌రావు, అజిత్‌రావు, సంజీవరావు, రాధిక, శిరీష, హరిప్రియ, హరిచరణ్‌రావు, సత్యంరావు, ఆనందరావు, రాజనర్సింగరావు, వెలమ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పంతం నెగ్గించుకున్న కల్వకుంట్ల!

- మెట్‌పల్లి ఏఎంసీ పాలకవర్గం ఖరారు
- చైర్మన్‌గా కూన గోవర్ధన్, వైస్ చైర్మన్‌గా తిప్పిరెడ్డి అంజిరెడ్డి

మెట్‌పల్లి, నవంబర్ 13: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కు సుదీర్ఘ కాలం తర్వాత కొత్త పాలకవర్గం ఖరారైంది. కొంత కాలంగా చైర్మన్ పదవిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఏఎంసీ చైర్మన్‌గా కూన గోవర్ధన్, వైస్ చైర్మన్‌గా తిప్పిరెడ్డి అంజిరెడ్డి నియమితులయ్యారు. మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడైన కల్వకుంట్ల సుజీత్‌రావుకు, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు మధ్య ఆదిపత్య పోరు కొనసాగుతున్నది. ఎవరికి వారే యుమునా తీరే అన్నట్లుగా నియోజకవర్గంలో తమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం సుజీత్‌రావు, నర్సింగరావుతో పాటు మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి తనయుడు కరమ్‌చంద్ పోటీపడగా అధిష్టానం నర్సింగరావుకు టికెట్ ఇచ్చి పోటీలో నిలిపింది. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైన నర్సింగరావు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. జువ్వాడికి కొమిరెడ్డి కరమ్‌చంద్‌తో సఖ్యత ఉన్నప్పటికీ సుజీత్‌రావుతో మాత్రం పొసగటం లేదు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు సైతం వేర్వేరుగా ఉండడం గమనార్హం. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి మంజూరైన నిధుల ప్రొసీడింగ్ పత్రాలను సైతం పోటాపోటీగా ఇప్పించుకుంటారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎవరికి వారే నామినేటేడ్ పోస్టులను తమ వెంటనడిచే అనుచరులకు ఇప్పించుకోవడంలో పై చెయ్యి సాధించేందుకు పోటీ పడ్డారు. అందుకు నియోజకవర్గంలో జరిగిన ఏఎంసీ, ఆలయ కమిటీ పాలకవర్గాల నియామకాలే నిదర్శనంగా చెప్పవచ్చు. నియోజకవర్గంలోని కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయ శాఖ ఆధీనంలోని గండిహన్మాన్ ఆలయ అభివృద్ధి కమిటీ, ఎడ్మల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కమిటీ చైర్మన్, పాలకవర్గ సభ్యుల నామినేటేడ్ పదవులు ఉండగా మెట్‌పల్లి ఏఎంసీ పాలకవర్గం మినహా మిగతా వాటన్నింటికీ జువ్వాడి ప్రతిపాదించిన వారికే పదవులు వరించాయి. అయితే, మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ పదవి విషయంలో సుజీత్‌రావు తన అనుచరుడైన కూన గోవర్ధన్ కోసం పట్టుబట్టగా, నర్సింగరావు మాత్రం తన ముఖ్య అనుచరుడు, గతంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌గా పనిచేసిన తిప్పిరెడ్డి అంజిరెడ్డికి చైర్మన్ పదవి ఇప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు అండదండలు పుష్కలంగా ఉండడంతో సుజీత్‌రావు వర్గానిదే పై చెయ్యి సాధించినట్లైంది. ఆయన అనుచరుడైన కూన గోవర్ధన్‌ను చైర్మన్‌గా, అంజిరెడ్డిని వైస్ చైర్మన్‌గా అధిష్టానం ఖరారు చేసింది. పది డైరెక్టర్ పదవుల్లోనూ వర్గాల వారీగా పంపకాలు జరుపుకొన్నట్లు తెలుస్తోంది. జువ్వాడి, సుజీత్‌రావు వర్గాలకు చెరో నాలుగు డైరెక్టర్ పదవులు, కొమిరెడ్డి కరంచంద్ వర్గానికి రెండు డైరెక్టర్ పదవుల చొప్పున కేటాయించినట్లు సమాచారం.

విషాద యాత్ర

- తిరుపతి దైవదర్శనానికి వెళ్తుండగా ఒకరు, తిరిగి వస్తుండగా మరొకరు రైలు కిందపడి మృతి
- కోరుట్ల, చింతలూరులో విషాదం

శ్రీకర్ (ఫైల్)

కోరుట్ల/రాయికల్, నవంబర్ 13: రెండు కుటుంబాలు తీర్థయాత్రలకు వెళ్లగా, ప్రమాదవశాత్తు జరిగిన రైలు ప్రమాదాలు వారి జీవితాల్లో విషాదయాత్రలుగా మిగిలాయి. తిరుమల తిరుపతి దైవదర్శనానికి వెళ్లొస్తుండగా ఒకరు, తిరిగి వస్తుండగా మరొకరు రైలుకిందపడి మృతి చెందారు. ఈ ఘటనలు కోరుట్ల, రాయికల్‌లో విషాదాన్ని నింపాయి. వివరాల్లోకి వెళ్తే.. రాయికల్ మండలం చింతలూరుకు చెందిన ముద్దం శ్రీకర్(28) ఈ నెల 8న కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి దైవదర్శనానికి వెళ్లాడు. తిరుపతి నుంచి తిరుగుపయానంలో ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతిచెందాడు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ వెంటనే స్పందించి శ్రీకర్ మృతదేహానికి త్వరగా పోస్టుమార్టం జరిపించి, తెలంగాణకు పంపించాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్‌ను ఫోన్‌లో కోరారు. కలెక్టర్ సత్యప్రసాద్‌కు సైతం ఫోన్ చేసి ప్రభుత్వ పక్షాన అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఉదయశ్రీ (ఫైల్)

కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డుకాలనీకి చెందిన సామల్ల గణేశ్- నీరజ దంపతుల కూతురు ఉదయశ్రీ(20) వరంగల్‌లో డీఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన గణేశ్ ఇటీవల ఇంటికివచ్చాడు. అందరూ కలిసి తిరుపతి వెళ్లేందుకు ట్రైన్ టికెట్లు బుక్ చేసుకున్నారు. ఆదివారం వరంగల్‌లో ఉన్న కూతురుతో కలిసి రైలులో ఎక్కారు. వేర్వేరు చోట్లలో సీట్లు కన్‌ఫార్మ్ కావడంతో తల్లిదండ్రులు ఒక బోగీలో, ఉదయశ్రీ మరో బోగీలో ఎక్కారు. అదే సమయంలో తల్లిదండ్రులు రైలులో కనిపించకపోవడంతో ఉదయశ్రీ ఆందోళనకు గురైంది. ప్లాట్ ఫామ్‌పై ఉండొచ్చని భావించి ట్రైన్ నుంచి కిందికి దిగే ప్రయత్నంలో అదుపుతప్పి కింద పడిపోయింది. తలకు తీవ్రగాయాలు కావడంతో రైల్వే అధికారులు ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. అనారోగ్యంతో గతంలో కొడుకు, ప్రస్తుతం ఒక్కగానొక్క కూతురు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సర్వే పకడ్బందీగా చేపట్టాలి

అధికారులు సర్వే చేస్తున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

కోరుట్ల రూరల్, నవంబర్ 13: ఇంటింటా సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని ఐలాపూర్ గ్రామంలో చేపడుతున్న ఇంటింటా సమగ్ర సర్వేను బుధవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తప్పులు లేకుండా కుటుంబ వివరాలను నమోదు చేయాలన్నారు. ఇంటి యజమానులు సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. గ్రామంలో పర్యటించి అధికారులకు పలు సూచనలిచ్చారు. అలాగే, ధర్మారం గ్రామంలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవోలు జీవాకర్‌రెడ్డి, శ్రీనివాస్, డీఆర్డీవో రఘువరన్, ఎంపీడీవో వొదల రామకృష్ణ, తహసీల్దార్ ఇట్యాల కిషన్, కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సీవీపీ రికవరీ నిలుపుదల

జగిత్యాల, నవంబర్ 13: 121 మంది పెన్షనర్లకు సీవీపీ (కమ్యూటెడ్ వాల్యు పెన్షన్) రికవరీ నిలుపుదలకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం హైకోర్టు ఉత్తర్వుల ప్రతులను జిల్లా ట్రెజరీ అధికారి సోఫియాకు అందజేశారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ, 15 సంవత్సరాల పాటు పెన్షనర్ల నుంచి సీవీపీ రికవరీ చేయడంపై హైకోర్టులో తమ అసోసియేషన్ సభ్యులు 121మంది తరపున కేసు దాఖలు చేయగా హైకోర్టు జస్టిస్ సుజొయ్ పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం పెన్షనర్లకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. దాదాపు రూ.4 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ఇక్కడ సంఘం సభ్యులు విజయ్, ప్రకాశ్ రావు, విశ్వనాథం, తదితరులున్నారు.

చల్మెడ లక్ష్మీనరసింహారావు ఔదార్యం

మేడిపల్లి, నవంబర్ 13: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన కొండ కిషన్‌గౌడ్, మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం రాజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారిని చికిత్స కోసం చల్మెడ దవాఖానలో చేర్పించి వైద్య సేవలందిస్తున్నారు. బుధవారం వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అలాగే, భీమారం మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్‌గౌడ్-లక్ష్మి దంపతుల కూతురు సాత్విక వివాహం అంతర్గాం గ్రామానికి చెందిన గొడిసెల మనోహర్‌గౌడ్-శోభ దంపతుల కుమారుడు మోహన్‌గౌడ్‌తో మేడిపల్లిలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో జరిగింది. చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్ రావు, మాజీ సర్పంచ్ బొంగోని రాజాగౌడ్, అభిలాష్, సంపత్‌కుమార్ తదితరులున్నారు.

ఘనంగా వెంకన్న కల్యాణం

కోరుట్ల రూరల్, నవంబర్ 13: వెంకటాపూర్ గ్రామ శివారులోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ తోట నారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్కం రాజేశ్, నాయకులు విఠల్, రవీందర్‌రెడ్డి, బర్కం బక్కన్న, బాస చంద్రశేఖర్, రాజ రెడ్డి, రమేశ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

మల్లాపూర్, నవంబర్ 13: రత్నాపూర్ శివారులోని శ్మశానవాటిక వద్ద ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్టు చేసినట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. రత్నాపూర్ శివారులో గ్రామానికి చెందిన సుద్దపల్లి సాయికుమార్, కుస్తాపూర్‌కు చెందిన కండెల రవితేజ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. వారి వద్ద నుంచి 200గ్రాములు గంజాయిని స్వాధీనం పరచుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఇద్దరి అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు. రాయికల్ మండలం కొత్తపేటకు గంజాయి విక్రేత నరేశ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ ఎస్ఐ కిరణ్‌కుమార్, సిబ్బంది, తదితరులున్నారు.

ఎల్వోసీ అందజేత

జగిత్యాల, నవంబర్ 13: సారంగాపూర్ మండలం బట్టపల్లికి చెందిన రమాదేవి అనారోగ్యంతో బాధపడుతుండగా, గ్రామ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. బుధవారం రమాదేవి కుటుంబ సభ్యులకు ఎల్వోసీ అందజేశారు.

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

కోరుట్ల, నవంబర్ 13: జాతీయ సాధన సర్వే పరీక్ష ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో బుధవారం ఇబ్రహీంపట్నం, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మల్లాపూర్, మేడిపల్లి, మెట్‌పల్లి, రాయికల్ మండలాలకు చెందిన మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ, జాతీయ సాధన సర్వే-2024 పరీక్షలో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. డిసెంబర్ 4న నిర్వహించి జాతీయ సాధన సర్వే పరీక్షపై 3, 6, 9వ తరగతుల విద్యార్థులకు నాస్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం, అకాడమిక్ మానిటరింగ్, స్కూల్ అడ్మినిస్ట్రేషన్, విద్యార్థుల హాజరు, డ్రాప్ బాక్స్‌లపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, జిల్లా సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, రాజేశ్, సంతోష్, అంజయ్య, మండల విద్యాధికారులు నరేశం, చంద్రశేఖర్, శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, రాఘవులు, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనర్సయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మిల్లులకు తరలించాలి

పెగడపల్లి, నవంబర్ 13: పెగడపల్లి మండలం రాంనగర్, పెగడపల్లిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆర్డీవో పులి మధుసూదన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, డీటీ రాజశేఖర్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, సింగిల్ విండో సిబ్బంది గోపాల్ రెడ్డి, దామోదర్, రాజు, హైమద్, అనిల్, అంజయ్య పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట

కథలాపూర్, నవంబర్ 13: కథలాపూర్ మండలం బొమ్మెన, తక్కళ్లపెల్లి గ్రామాల్లో బుధవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ విద్యుత్ మోటర్లను పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. మోటర్లకు కెపాసిటర్లు బిగించుకుంటే పనితీరు మెరుగ్గా ఉండడంతో పాటు విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివాకర్‌రావు, లైన్‌మెన్ భూమేశ్వర్, రైతులు కొమ్ముల కిషన్‌రెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమాలు, పాఠశాలలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

జగిత్యాల రూరల్, నవంబర్ 13: జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఆశ్రమాలు, సంస్థలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దివ్యాంగుల సంక్షేమ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 15లోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 16 తర్వాత రిజిస్ట్రేషన్ లేని సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వివరాలకు టోల్‌ఫ్రీ నంబర్ 155326లో సంప్రదించాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

కథలాపూర్, నవంబర్ 13: కథలాపూర్ మండలం తాండ్యాల, గంభీర్‌పూర్, బొమ్మెన, కథలాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు. తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించి, ట్యాబ్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. ఇక్కడ డీఎస్‌వో జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ వినోద్, ఆర్ఐ నాగేశ్, సీఈవో ఉశకోల అరుణ్, సీసీలు తదితరులున్నారు.

గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జగిత్యాల, నవంబర్ 13: గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లపై బుధవారం ఆయన ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 17న ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు రెండు సెషన్లు, 18న ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో కలెక్టర్ బీ సత్య ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీటులో దినుసుల కొనుగోళ్లు

జగిత్యాల టౌన్, నవంబర్ 13: జగిత్యాల మార్కెట్ యార్డులో బుధవారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1885, గరిష్ఠ ధర రూ. 1996 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. అలాగే, ఎంటీయూ 1010 రకం వరి ధాన్యానికి రూ. 1885-1996, బీపీటీకి రూ. 2100-2200, హెచ్ఎంటీకి రూ. 1589-1589, జేఎస్ఆర్‌కు రూ. 2080-2626, ఆర్ఎన్ఆర్‌కు రూ. 2260-2260 చొప్పున పలికినట్లు వివరించారు.

బాలల దినోత్సవం

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 13: స్థానిక రవీంద్ర ప్లేస్కూల్‌లో బుధవారం ముందస్తు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు, కొమురవెల్లి కిషన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, రాజు, మౌనిక, కిషన్, పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక డంపుల సీజ్

ఇబ్రహీంపట్నం, నవంబర్ 13: మండలంలోని కోమటికొండాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 40 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేసినట్లు తహసీల్దార్ ప్రసాద్ బుధవారం తెలిపారు. అలాగే, గోదావరి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు.

నూతన నియామకం

మెట్‌పల్లి, నవంబర్ 13: చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన జడల తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తిరుపతి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

జేఎన్టీయూలో ఫ్రెషర్స్ డే

కొడిమ్యాల, నవంబర్ 13: మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావు, జేఎన్టీయూ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ వసంత్‌కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

జగిత్యాల టౌన్, నవంబర్ 13: సమగ్ర సర్వే నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనందరావు, యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. వారి వెంట సంఘం నాయకులు తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

జగిత్యాల రూరల్, నవంబర్ 13: జగిత్యాల రూరల్, అర్బన్ మండలంలోని వెల్దుర్తి, వంజరిపల్లి, నర్సింగాపూర్, అంతర్గాం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా మార్కెటింగ్ అధికారి జితేంద్ర ప్రసాద్ బుధవారం సందర్శించారు. ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రికార్డులు, ఆన్‌లైన్ నమోదు, తదితర అంశాలను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం, గన్నీ సంచులు, సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, మార్కెటింగ్ సీసీ సత్యనారాయణ, ఏఈవో రమ్య, సీసీ విద్యాసాగర్, వీవోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

మల్యాల, నవంబర్ 13: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి శివకుమార్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అనుపమ తెలిపారు. శివకుమార్‌ను పాఠశాల చైర్‌పర్సన్ అర్షనపల్లి రజిత, ప్రధానోపాధ్యాయురాలు అనుపమ, పీడీ విశ్వప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

డీఎస్పీకి ఏఐఏవైఎస్ సభ్యుల సత్కారం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 13: మెట్‌పల్లి డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాములును బుధవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏవైఎస్) మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్‌కుమార్, మ్యాదరి శివాగ్ని, గన్యారపు హరీశ్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వైద్యాధికారి

కోరుట్ల, నవంబర్ 13: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఇటీవల వచ్చిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా, ఎమ్మెల్యే వైద్యాధికారికి అభినందనలు తెలిపారు. ఇక్కడ డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, వైద్య సిబ్బంది మల్లికార్జున్, మర్రి సంతోష్, ధనుంజయ్, భూషన్ తదితరులున్నారు.

సర్వే తప్పులు లేకుండా చేపట్టాలి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 13: ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేను తప్పులు లేకుండా చేపట్టాలని డీఆర్డీవో రఘువరన్ ఎన్యుమరేటర్లకు సూచించారు. ఇబ్రహీంపట్నంలో బుధవారం ఎన్యుమరేటర్లు చేపట